తెలంగాణ

ప్రజావారధి

ప్రతి అడుగు నిజం వైపు

www.telanganaprajavaradhi.com

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 01 | శుక్రవారం | 30 - 10 - 2026 | ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి | పేజీలు : 2

బుజిలాపురంలో..

రూ.కోటి భూవివాదం

సర్వే నంబర్ 541 చుట్టూ వివాదం



ఈ క్రింది విధముగా తెలుప నైనది.

కావున సర్వే నం. 541 లో ప్రస్తుత పహాణి ప్రకారం ఈ క్రింద చూపబడిన సబ్ డివిజన్ లను ఇండ్ల స్థలాలుగా నమో[దు]

చేయుటకు ప్రతిపాదించనైనది.

క్రమ సంఖ్య	సర్వే నెంబర్ సబ్ డివిజన్	విస్తీర్ణం	పట్టాదారు పేరు / తండ్రి పేరు
1	541/3/3/1/1/1/2	ఎ 0.06 గుంటలు	చింతల విజయ భాస్కర్ రెడ్డి తండ్రి రాజ నర్సింహ్మ రెడ్డి
2	541/3/3/2	ఎ 0.0328 గుంటలు	
3	541/3/3/1/2	ఎ 0.05 గుంటలు	
4	541/3/3/1/1/2	ఎ 0.06 గుంటలు	
5	541/3/3/1/1/1/1/1	ఎ 0.27 గుంటలు	
6	541/4/2	ఎ 0.10 గుంటలు	దాతరాసి ఇస్తారి తండ్రి యాదయ్య
7	541అ1/1	ఎ 0.08 గుంటలు	చింతల రాజి రెడ్డి తండ్రి ఎల్లా రెడ్డి
8	541/అ2	ఎ 0.08 గుంటలు	చింతల సందీప్ రెడ్డి తండ్రి ఎల్లా రెడ్డి
9	541/3/3/1/1/1/1/2	ఎ 0.18 గుంటలు	దాతరాసి ఇస్తారి తండ్రి యాదయ్య

రెవెన్యూ అధికారులు నోటీస్‌పై చేసిన ఇండ్ల స్థలాల భూములు



దిద్దినట్టు ఉన్న 1బి రెవెన్యూ రికార్డ్

- ఇండ్ల స్థలాలకు అమ్ముకున్న రైతులు
- రైతుల ఫిర్యాదులను పట్టించుకోని రెవెన్యూ అధికారులు
- ఫీల్డ్ విజిట్ చేయకున్నా జిల్లా అధికారులకు రిపోర్ట్
- 1బి రికార్డుల్లో దిద్దారన్న ఆరోపణలు
- తానిచ్చిన రికార్డ్ కాపీలే చెల్లవంటున్న తహసీల్దార్
- రెండుసార్లు ఎక్కిందని రైతు పేరున ఉన్న భూమిని తొలగించాలని ఆర్డీవోకు ఫైల్ పంపిన తహసీల్దార్



లేఖ సంఖ్య B/45/2026. తేది: 28/01/2026.

విషయము:- చింతల భాస్కర్ రెడ్డి తండ్రి రాజ నర్సింహ్మ రెడ్డి మరియు చింతల రాజి రెడ్డి తండ్రి ఎల్లా రెడ్డి గ్రామము బుజిలపురం గ్రామము మోత్కూర్ మండలం గారి అర్జీ పై వివరణ ఇచ్చుట గురించి.

సూచన:- 1. చింతల విజయ భాస్కర్ రెడ్డి తండ్రి రాజ నర్సింహ్మ రెడ్డి గ్రామము: బుజిలపురం, మోత్కూర్ మండలం గారి అర్జీ తేది:19/01/2026.

2. చింతల రాజి రెడ్డి తండ్రి ఎల్లా రెడ్డి గ్రామము: బుజిలపురం, మోత్కూర్ మండలం గారి అర్జీ తేది:17/01/2026.

******

పై సూచన అనుసారము చింతల విజయ భాస్కర్ రెడ్డి తండ్రి రాజ నర్సింహ్మ రెడ్డి మరియు చింతల రాజి రెడ్డి తండ్రి ఎల్లా రెడ్డి గ్రామము బుజిలపురం గారు సర్వే నెం. 541/3/1 లో విస్తీర్ణం ఎ 1.17 గుంటల భూమిలో నుండి 1) 2005 సంవత్సరం జనవరిలో 541/3/1 నుండి ఎ 0.18 గుంటలు మరియు 2) 2026 సంవత్సరంలో 541/3/1 నుండి ఎ 0.18 గుంటలు, రెండు సార్లు పట్టా మార్పిడి జరిగినదని, అట్టి పట్టా మార్పిడికి సంబంధించిన వివరాలు ఇవ్వగలరని కోరియున్నారు.

ఇట్టి విషయమై కార్యాలయపు రికార్డు పరిశీలించగా పౌతి ద్వారా జరిగిన పట్టా సర్వే నెం. 541/3/1 ఎ 0.18 గుంటలు భూమి అమెండ్ మెంట్ నం., 2004-05 క్రమ సంఖ్య 26/2004-05 నందు దాతరాసి మాదయ్య తండ్రి ... గారి నుండి దాతరాసి ఇస్తారి తండ్రి మాదయ్య గారికి అమెండ్ మెంట్ లో నమోదు కలదు, కాని పూర్తి ఫైల్ లభ్యముగా లేదు, మరియు 2026 లో దాతరాసి ఇస్తారి గారు పెండింగ్ మ్యుటేషన్ దరఖాస్తును పరిశీలించగా చింతల విజయ భాస్కర్ రెడ్డి గారు చుక్క యల్లయ్య గారికి సర్వే నెం. 541 లో ఎ 0.18 గుంటలు రిజిస్ట్రీ డాక్యుమెంట్ నెం. 26/1984 ద్వారా తేది:07/01/1984 నాడు అమ్మకం జరిపినారు, తదుపరి చుక్క యల్లయ్య తండ్రి రాజయ్య గారు రిజిస్ట్రీ డాక్యుమెంట్ నెం. 678/1987 ద్వారా తేది:09/06/1987 నాడు, దాతరాసి మాదయ్య గారికి సర్వే నెం. 541/3 లో ఎ 0.18 గుంటలు అమ్మకం జరిపినారు, దాతరాసి మాదయ్య గారు మరణించినందున వారి కుమారుడు దాతరాసి ఇస్తారి గారు ఇట్టి భూమి సర్వే నెం. 541/3 లో ఎ 0.18 గుంటలను 2026 లో పెండింగ్ మ్యుటేషన్ క్రింద చేసినటువంటి దరఖాస్తును, E.C మరియు రిజిస్టర్ డాక్యుమెంట్ ప్రకారం పట్టాను అమలు పరచుట జరిగినది అని తెలియజేసినది.

//TRUECOPY//

తహశీల్దారు,
Tahsildar
మోత్కూర్ మండలము

తహసీల్దార్ ఇచ్చిన ఎండార్స్‌మెంట్ కాపీ

ప్రజావారధి/మోత్కూరు

ఓ భూమిపై నెలకొన్న సమస్యను పరిష్కరించాల్సిన రెవెన్యూ అధికారులే ఆ సమస్యను మరింత జఠిలం చేస్తూ భూరికార్డులే తారుమారు చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సమస్యపై పలుమార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని, కనీసం ఫీల్డ్ విజిట్ చేయకుండానే ఆఫీసులో కూర్చుని ఇష్టమొచ్చిన విధంగా రిపోర్టులు తయారు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో నెలకొన్న భూవివాదాన్ని అధికారులు పరిష్కరించకుండా నెలల తరబడి తాత్సారం చేస్తుండటంతో ఆ వివాదం రోజుకింత ముదురుతోంది. వివరాల్లోకి వెళితే..

బుజిలాపురంలో సర్వే నంబర్ 541 చుట్టూ వివాదం

బుజిలాపురంలో రూ.కోటి విలువైన భూమి చుట్టూ వివాదం నెలకొంది. బుజిలాపురం గ్రామంలోని సర్వే నంబర్ 541లో 11 ఎకరాల 36 గుంటల భూమి ఉంది. అందులో చేతరాశి ఇస్తారికి 4.36 ఎకరాలు, చేతరాశి వీరస్వామికి 1.22 ఎకరాలు, చింతల రాజిరెడ్డికి 1.35 ఎకరాలు, చింతల సందీప్ రెడ్డికి 1.39 ఎకరాలు, చింతల విజయభాస్కర్ రెడ్డికి 1.17 ఎకరాల భూమి ఉండగా, అందులో చింతల విజయభాస్కర్ రెడ్డి 1.17 ఎకరాలు, చింతల రాజిరెడ్డి 20 గుంటలు, చేతరాశి ఇస్తారి 9 గుంటలు మొత్తం 2.06 ఎకరాల భూమిని ఇండ్ల స్థలాల కింద గ్రామం లోని కొందరికి అమ్ముకున్నారు. స్థలాలు కొనుక్కున్న వారు ఇండ్లు కట్టుకుని నివాసం ఉంటుండగా, ఆ ఇండ్లకు ఇంటి నంబర్లు కూడా వచ్చాయి. చింతల విజయభాస్కర్ రెడ్డి నుంచి ఇండ్ల స్థలాలు కొనుక్కున్న వారు ఇటీవల రిజిస్ట్రేషన్లు కూడా చేసుకున్నట్టు తెలిసింది. ఈ నేపథ్యం లో సర్వే నంబర్ 541లోనే ఉన్న చింతల విజయభాస్కర్ రెడ్డి, చేతరాశి ఇస్తారి మధ్య భూ వివాదం నెలకొంది. దీంతో ఇరువురు అధికారులకు పరస్పర ఫిర్యాదులు చేశారు. 541/3లో చింతల విజయభాస్కర్ రెడ్డి చింతల రాంరెడ్డి నుంచి 1.17 గుంటలు కొన్నారు. అందులో 39 గుంటలు ఇండ్ల స్థలాల కింద అమ్ము కోగా, మరో 18 గుంటలు చేతరాశి యాదయ్యకు అమ్మగా 2004లో ఆర్వోఆర్ ద్వారా రికార్డుల్లోకి ఎక్కింది. 541/4లో చింతల వెంకట్ రెడ్డి నుంచి చింతల విజయభాస్కర్ రెడ్డి చేసుకున్న భాగ పంపిణీలో భూమి నుంచి 1984లో చుక్క ఎల్లయ్యకు 18 గుంటలు (డాక్యుమెంట్ నెం.26/1984), 1987లో చుక్క ఎల్లయ్య నుంచి చేతరాశి యాదయ్య 18 గుంటల భూమి కొనుగోలు (డాక్యుమెంట్ నెం.678/1987) చేశారు. ఈ డాక్యుమెంట్ 2025 వరకు కూడా ఆన్‌లైన్‌లో నమోదు కాలేదు. విజయభాస్కర్ రెడ్డి అమ్మిన ఇండ్ల స్థలాల పంచాదిలో ఈ డాక్యుమెంట్ తెరపైకి రావడంతో దాన్ని ఆన్‌లైన్‌లో స్కాన్ చేసి పెండింగ్ మ్యూటేషన్ కింద 2026 జనవరి 5న రిజిస్ట్రేషన్ చేశారు. తనకున్న భూమి లో 39 గుంటల భూమినే ఇండ్ల స్థలాలకు అమ్మానని, మిగతా భూమిని తన పేరున ఎక్కించాలని విజయ భాస్కర్ రెడ్డి ఒకవైపు, విజయభాస్కర్ రెడ్డికి ఉన్న భూమిని మొత్తం ఇండ్ల స్థలాలకు అమ్ముకున్నాడని, ఆ 18 గుంటల భూమిని తాము కొనుక్కున్నామని, అన్ని పత్రాలు ఉన్నాయని చేతరాశి ఇస్తారి మరోవైపు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. భూములకు ధరలు పెరిగిన నేపథ్యంలో ఈ 18 గుంటల స్థలం విలువ సుమారు రూ.కోటి వరకు ధర పలుకుతున్నట్టు తెలుస్తోంది. కాగా ఇళ్ల స్థలాల కింద అమ్ముకున్న భూమి రికార్డుల్లో 2004లో ఇండ్ల స్థలాల కింద నమోదై పహాణీలో ఉండగా, ఆ ఇండ్ల స్థలాల భూమినే 2019లో మళ్లీ ధరణిలో ఎక్కించి రైతుబంధు కూడా తీసుకుంటున్నట్టు తెలిసింది.

తానిచ్చిన రికార్డ్ కాపీనే చెల్లదంటున్న తహసీల్దార్

సర్వే నంబర్ 541/3/1లో 1.17 ఎకరాల స్థలంలో 18 గుంటలు 2005లో ఒకసారి, 2026లో అదే సర్వే నంబర్‌లో 18 గుంటలు రెండోసారి పట్టా మార్పిడి జరిగిందని చింతల విజయభాస్కర్ రెడ్డి చేసిన ఫిర్యాదుపై మోత్కూరు తహసీల్దార్ 2026 జనవరి 28న రెండు వేర్వేరు సర్వే నంబర్లలో 18 గుంటల చొప్పున రికార్డుల్లో నమోదైందని ఎండార్స్‌మెంట్ చేసి ఇచ్చారు. చేతరాశి ఇస్తారి చేసిన ఫిర్యాదుపై తహసీల్దార్ విజయభాస్కర్ రెడ్డికి నోటీస్ ఇవ్వగా తనకున్న భూమిని ఇండ్ల స్థలాల కింద అమ్ముకున్నట్టు 2025 అక్టోబర్ 13న ఆయన తహసీల్దార్‌కు వివరణ ఇస్తూ లెటర్ ఇచ్చారు. కాగా 541 సర్వే నంబర్‌లో తాము ఇండ్ల స్థలాలు కొనుక్కుని ఇండ్లు కట్టుకుని నివాసం ఉంటున్నామని, ఆ భూమిని రికార్డుల్లో తొలగించి ఇండ్ల స్థలాల కింద నమోదు చేయాలని ఇండ్ల స్థలాలు కొనుక్కున్న గ్రామస్తులు తహసీల్దార్‌కు దరఖాస్తు చేశారు. గ్రామస్తుల దరఖాస్తుతో తహసీల్దార్ 2026 జూలై 18న ఇండ్ల స్థలాలకు భూములు అమ్ముకున్న ఐదుగురికి నోటీసులు పంపారు. అందులో 541 సర్వే నంబర్‌లో 11.36 ఎకరాల భూమి ఉందని, అందులో చింతల విజయభాస్కర్ రెడ్డి 1.07 ఎకరాలు, చేతరాశి ఇస్తారి 10 గుంటలు, చింతల రాజిరెడ్డి 8 గుంటలు, చింతల సందీప్ రెడ్డి 8 గుంటలు, చేతరాశి ఇస్తారి 18 గుంటల భూమిని అమ్ముకున్నట్టు నోటీస్‌పై చేశారు. అందులో 18 గుంటలు తమ భూమి అని డాక్యుమెంట్లతో చేతరాశి ఇస్తారి తహసీల్దార్‌కు వివరణ ఇచ్చారు. 22 మంది ఇండ్ల స్థలాల కింద 2.06 ఎకరాలు కొనుక్కున్నట్టు సర్వే చేసి రిపోర్ట్ ఇచ్చారు. కానీ తహసీల్దార్ ఇచ్చిన నోటీసుల్లో 2.10 ఎకరాల భూమి ఉన్నట్టు ఉంది. ఈ నేపథ్యంలో ఏం జరిగిందో తెలియదు గాని 18 గుంటల భూమి రెండుసార్లు ఎక్కిందని, అందుకు సంబంధించి సరైన పత్రాలు చూపించని పక్షంలో తగిన చర్యలు తీసుకుంటామని 2026 ఏప్రిల్ 1న, మే 26న, జూన్ 9న తహసీల్దార్ చేతరాశి ఇస్తారికి మూడుసార్లు నోటీసులు ఇచ్చారు. ఆ నోటీసులకు ఆయన డాక్యుమెంట్లతో సహా వివరణ ఇచ్చారు. 1బి రికార్డుల్లో సైతం పేర్లు దిద్దినట్టు తెలిసింది. రెండు భూముల సర్వే నంబర్లు, హద్దులు వేర్వేరని, తహసీల్దార్ కనీసం ఫీల్డ్ విజిట్ కూడా చేయకుండా ఏకపక్షంగా నోటీసులు ఇస్తుందని, తహసీల్దార్ స్వయంగా ఇచ్చిన రికార్డుల కాపీలను కూడా పరిగణలోకి తీసుకోకుండా 18 గుంటల భూమిని తన పేరు నుంచి తొలగించేందుకు కుట్ర చేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.

2లో

మొదటి పేజీ తరువాయి..

ఆర్డీవోకు ఫైల్ పంపిన తహసీల్దార్

18 గుంటల భూమికి సంబంధించి మోత్కూరు తహసీల్దార్ భువనగిరి ఆర్డీవోకు ఫైల్ పంపినట్లు సమాచారం. చేతరాశి ఇస్తారి పేరున రెండుసార్లు రికార్డుల్లో ఎక్కిందని రిపోర్ట్ చేసినట్టు తెలిసింది. తహసీల్దార్ చెప్పిన ప్రకారమే గతంలోనే ఒకసారి రికార్డుల్లోకి ఎక్కి ఉంటే రెండోసారి మళ్లీ ఎలా నమోదు చేస్తారని, అధికారులు కూడా అలా ఎలా ఎంట్రీ చేస్తారన్నది వారికే తెలియాలి. ఆ సర్వే నంబర్‌లో ఒక వ్యక్తి ఇండ్ల స్థలాలకు అమ్ముకున్న భూమిని రికార్డుల్లో నుంచి తొలగించి, రైతుబంధు నిలిపివేసేలా చర్యలు తీసుకోని అధికారులు..తనకు అన్ని రికార్డులు ఉన్నాయని, ఫీల్డ్ విజిట్ చేసి న్యాయం చేయాలని కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న మరో రైతును మాత్రం అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. చేతరాశి ఇస్తారి పేరున ఉన్న 18 గుంటల భూమిని రెవెన్యూ అధికారులు తొలగించి ఆ భూమిని ఏం చేస్తారన్నది తెలియడం లేదు. కాగా గతంలో విజయభాస్కర్‌రెడ్డి మిస్సింగ్ సర్వే నంబర్ కింద తనకు 22 గుంటల భూమి తక్కువగా వస్తుందని తహసీల్దార్‌కు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిసింది.

బుజిలాపురంలో రూ.కోటి భూవివాదం


LOCATION SKETCH

SURVEY NO :- 541

N

GRAMA KANTHAM

541
540
215

SCALE : 1" = One mile
Village : BUJILAPURAM
Mandal : MOTHKUR
Dist : YADADRI BHUVANAGIRI

INDEX :- EXISTING HOUSES IN SY. NO. 541

1. ANREDDY YADIREDDY S/O KONDAL REDDY = 102 Sq. Yards
2. PANDULA SANTOSHA W/O NARSIMHA = 310 Sq. Yards
3. AVULA JAYAMMA W/O SAMMAIAH = 312 Sq. Yards
4. ANREDDY SANJEEVA REDDY S/O KONDAL REDDY = 307 Sq. Yards
5. ANREDDY SANJEEVA REDDY S/O KONDAL REDDY = 221 Sq. Yards
6. GUDEY PUSHPA W/O VENKANNA
7. GUDEY MALLAIAH S/O RAMAIAH = 340 Sq. Yards
8. AVULA PICHAMMA W/O LINGAIAH = 273 Sq. Yards
9. CHINTHALA RAJIREDDY S/O YELLA REDDY = 98 Sq. Yards
10. MANDRA NARSAIAH S/O MALLAIAH = 450 Sq. Yards
11. AKULA YADAMMA W/O LATE YADAIAH = 116 Sq. Yards
12. AKULA ANJAIAH S/O NARSAIAH = 108 Sq. Yards
13. AKULA LINGASWAMY S/O KISHTAIAH = 65 Sq. Yards
14. PASUNOORI VENKATESHWARLU S/O RAJAMALLAIAH = 25 Sq. Yards
PASUNOORI SRINIVAS S/O RAJAMALLAIAH = 25 Sq. Yards
PASUNOORI VIJAYKUMAR S/O RAJAMALLAIAH = 25 Sq. Yards
15. PASUNOORI VIJAY KUMAR S/O RAJAMALLAIAH = 254 Sq. Yards
16. PARUPALLY SIDDAIAH S/O CHANDRAIAH = 195 Sq. Yards
17. CHENI SRINIVAS S/O SATYANARAYANA = 210 Sq. Yards
18. VANGALA LAXMAMMA W/O RANGAIAH = 150 Sq. Yards
19. MEDIMENKALA NARSI REDDY S/O MUTHI REDDY = 207 Sq. Yards
20. CHETHARASI ISTHARI S/O MADAIAH = 645 Sq. Yards
21. HOUSES AREA SOLD BY CHINTHALA VIJAYBHASKAR REDDY = 5764 Sq. Yards
22. GOVT. HOSPITAL - AYUSHMAN AROGYA MANDIR = 261 Sq. Yards

TOTAL EXTENT UNDER NON-AGRICULTURE PURPOSE = 10,463 Sq. Yards / Ac. 2-06½ Gts.

Prepared by

// ATTESTED //
Tahsildar
Mothkur (M),
Yadadri Bhongir (Dist)

ఇండ్ల స్థలాలు కొన్నవారి లోకేషన్ సర్వే రిపోర్ట్

ఆర్డీవోకు ఫైల్ పంపాం

-జ్యోతి, తహసీల్దార్, మోత్కూరు

చింతల విజయభాస్కర్‌రెడ్డి, చేతరాశి ఇస్తారి భూ వివాదంలో 18 గుంటల భూమికి సంబంధించి అన్ని రికార్డులు పరిశీలించిన తర్వాతే ఇస్తారి పేరున ఉన్న 18 గుంటల భూమి తొలగించాలని ఆర్డీవోకు ఫైల్ పంపాం. రికార్డుల ఆధారంగానే చర్యలు తీసుకుంటాం. విజయభాస్కర్ రెడ్డి ఇండ్ల స్థలాలకు అమ్ముకున్న భూమి మళ్లీ రికార్డుల్లోకి ఎలా ఎక్కిందో తెలియదు. ఆ భూమిని రికార్డుల నుంచి తొలగించి ఇండ్ల స్థలాల కింద నమోదు చేస్తాం. రైతుబంధు తీసుకుంటే దానిని రికవరీ చేసేలా చర్యలు తీసుకుంటాం. 18 గుంటల భూమి విషయంలో ఆర్డీవో, కలెక్టర్ తీసుకునే చర్యల ఆధారంగా ముందుకెళతాం. తప్పుడు రికార్డులతో అధికారులను తప్పుదారి పట్టిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం.

తహసీల్దార్ ఏకపక్షంగా వ్యవహస్తున్నారు

-చేతరాశి ఇస్తారి, రైతు, బుజిలాపురం

18 గుంటల భూవివాదంలో మోత్కూరు తహసీల్దార్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు. చింతల రాంరెడ్డి నుంచి చింతల విజయభాస్కర్ రెడ్డి 541/3లో 1.17 ఎకరాలు కొనగా అందులో 39 గుంటలు ఇండ్ల స్థలాలకు అమ్ముకున్నారు. మిగతా 18 గుంటలు నా తండ్రి చేతరాశి యాదయ్య కొనగా నా పేరున 2004లో ఆర్వోఆర్ ద్వారా రికార్డుల్లో నమోదు చేశారు. ఆనాటి నుంచి కాస్తు, కబ్జాలో ఇస్తారి పేరు రికార్డుల్లో ఉంది. 541లో చింతల వెంకట్‌రెడ్డి నుంచి చింతల విజయభాస్కర్ రెడ్డికి వచ్చిన భూభాగ పంపిణీలో 18 గుంటల భూమిని చుక్క ఎల్లయ్యకు 1984లో అమ్మారు. 1987లో ఎల్లయ్య నుంచి నా తండ్రి కొని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ రెండు భూములకు సంబంధించి హద్దులు, సర్వే బైనంబర్లు వేరుగా ఉన్నాయి. సుమారు కిలోమీటరు దూరంలో ఉన్న సర్వే నంబర్ 6లో ఉన్న మా భూమిని ఆక్రమించి ఈ భూమిని వివాదంలోకి నెట్టారు. సర్వే నంబర్ 6లో ఉన్న భూవివాదంపై తహసీల్దార్‌కు ఫిర్యాదు చేయగా తహసీల్దార్ కోర్టుకు వెళ్లమని చెప్పారు. కానీ 541లో ఉన్న భూ వివాదంపై మాత్రం తహసీల్దార్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు.

30 గుంటల భూమి మాకే తక్కువగా వస్తుంది

-చింతల విజయభాస్కర్ రెడ్డి, రైతు, బుజిలాపురం

540, 541లో చింతల వెంకట్ రెడ్డి నుంచి 2.17 ఎకరాల భూమి కొని రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నాం. చింతల రాంరెడ్డి నుంచి 1.17 ఎకరాలు కొన్నాం. రాంరెడ్డి నుంచి కొన్న 1.17 ఎకరాల నుంచి 1.07 గుంటల భూమిని ఇండ్ల స్థలాల కింద అమ్మాం. నాలా ద్వారా ఇండ్ల స్థలాలు కొనుక్కున్న వారు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. కొందరు ఇంకా చేసుకోలేదు. దస్తావేజుల మీదనే ఉంది. రాంరెడ్డి నుంచి కొన్న భూమిలో ఇంకా 10 గుంటల భూమి నా పేరున ఉంది. 540 సర్వే నంబర్‌లో వెంకట్ రెడ్డి ద్వారా కొన్ని భూమిలో చేతరాశి యాదయ్యకు 18 గుంటలు అమ్మాం. 541లో చేతరాశి యాదయ్యకు ఎకరాం, చుక్క ఎల్లయ్యకు 18 గుంటలు అమ్మాం. చుక్క ఎల్లయ్య నుంచి 18 గుంటలు చేతరాశి యాదయ్య కొన్నారు. 30 గుంటల భూమి ఇంకా నాకే తక్కువగా వస్తుంది. ఇండ్ల స్థలాల కింద అమ్ముకున్న భూమి రికార్డుల్లో నుంచి తొలగించారు. రైతుబంధు పడుతుందన్నది అవాస్తవం.